తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





# వైభవంగా శ్రీ సత్యదేవుని తిరుచ్చి సేవ



**అన్నవరం, నవంబర్ 22 ( ప్రభాతవార్త ) :**
కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం శ్రీ సత్యదేవుని తిరుచ్చి సేవ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములు, ఆభరణములతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించారు. దేవస్థానం అధికారులు కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్చరణ, మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ముమ్మార్లు ప్రదక్షిణ గావించారు. తిరుచ్చిసేవ వెంట సత్యదేవుని నామస్మరణతో భక్తులు అనుసరించారు. ఈ కార్యక్రమంలో ,ఆస్థాన వేధ పండితులు,వ్రత పురోహితులు,ఆలయ అర్చకులు కంచిభట్ల రామ్ కుమార్, ఆలయ అధికారి ఎం గణపతి,దేవస్థానం అధికారులు ,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు



**అత్రేయపురం, ననవంబర్ 22 ( ప్రభాతవార్త ) :**
మెదడుకు మంచి ఆహారం పుస్తకమని టీడీపీ నాయకులు ముళ్ళపూడి భాస్కరరావు అన్నారు. 58 వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలలో భాగంగా పేరవరంశాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం తో ఘన ముగిసాయి. ముఖ్యఅతిదులుగా గంటి విజభారతి నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ వారం రోజులు జరిగిన వివిధ పోటీల్లోపాల్గొని ప్రతిభ చూపిన విజేతలుగా గెలుపొందిన విద్యార్థులకు వారి చేతుల మీదుగా విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్ వాటర్ బాటిల్స్ జనరల్ నాలెడ్జి ఇంగ్లీష్ గ్రామర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయం సంస్థ మాజీ డైరెక్టర్ వాకలపూడి కృష్ణ రావు సభ అధ్యక్షతవహించగా, కమిటీ సభ్యులు వెంపటి కృష్ణ మూర్తి పర్యవేక్షణ చేసారు. మా గ్రామంలో ఉన్నటువంటి లైబ్రరీలో ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయం సంస్థ కార్యదర్శి వెంకట రావు వారోత్సవాలు సందర్శించి గ్రంథాలయం అధికారిణి శ్రీదేవి నిర్మల ను అభినందించారు పలువురు గ్రామ పెద్దలకు సత్కరించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అయ్యగారు వెంకట రమణ, విద్యార్థులను ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గ్రంథాలయం అధికారి కృష్ణ మూర్తి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు,ముళ్ళపూడి సత్యనారాయణ, వేణు గోపాల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, సిబ్బంది విజయ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ ఐక్యతలో కవులు పాత్ర ఎంతో ఉంది : ఎమ్మెల్యే సత్యానందరావు

**అంబాజీపేట, నవంబర్ 22 ( ప్రభాతవార్త ) :**
సమాజంలో ఐక్యత, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో కవులు, కళాకారులు పాత్ర ఎంతో ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ది అరిగెల బలరామ్మూర్తి సాహితీ కళాపీఠం తృతీయ వార్షికోత్సవం సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. అంబాజీపేట కొర్లపాటి వారి పాలెంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ సమీపంలోని సామాజిక భవనంలో కవితా పోటీలలో పాల్గొన్న కవులకు సత్కార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లా డుతూ గత కాలంలో కవులకు, కళాకారులకు ఎంతో



ఆదరణ ఉండేదని,నేడు కంప్యూటర్ యుగంలో కాలక్రమేణ ఆదరణ తగ్గిందన్నారు. నేటి తరానికి తెలుగు సాహిత్యంను పరిచయం చేసే కవులు కనుమరుగవుతున్న దశలో స్వతహాగా కవి అయిన అంబాజీపేటకు చెందిన బలరామమూర్తి కవులను, కళాకారులను సమాజానికి పరిచయం చేయాలనే ఆలోచనతో ది అరిగెల బల రామమూర్తి సాహితీ కళాపీఠం ప్రారంభించడం అభినందనీయ మన్నారు. అలాగే బలరామమూర్తి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి,కేకును కోసి ఘనంగా సత్కరించారు. అనంతరం సాహిత్య కళా పీఠం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కవితా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. అలాగే బలరామూర్తికి వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కవులు, కళాకారులు, ప్రత్యేక ఆహ్వానితులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జాతీయ ప్రెస్ కౌన్సిల్ కార్యవర్గ సభ్యుడుగా ఇటీవల నియమితులైన కొర్లపాటివారి పాలెంకు చెందిన సీనియర్ పాత్రికేయులు పరసా సుబ్బారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి డి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపై ప్రత్యేక గ్రామ సభలు

**యు.కొత్తపల్లి, నవంబర్ 22 ( ప్రభాతవార్త ) :**
మండలంలోని అన్ని గ్రామాల్లోనూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఉదయం, మధ్యాహ్నం గ్రామాల వారీగా ఈ సభలను వివిధ మండల స్థాయి అధికారులు ప్రత్యేక అధికారులుగా నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభల్లో జాబ్ కార్డుల్లో ఈకేవైసీ నవీనీకరణ,నూతన జాబ్ కార్డులు కొరకు అర్జీలు స్వీకరణ, పని కావాలన్న వారికి కల్పించడం, 2026- 27 సంవత్సరానికి నూతన పనులు గుర్తించడం వంటి పనులపై ధృష్టి సారించడం జరిగింది. కొండెవరంలో జరిగిన గ్రామ సభలో ఉపాధి హామీ పథకం ఏపీఓ



కొండలరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధి శ్రామికులకు కావాల్సిన, నిర్దేశించిన పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్. డబ్ల్యు.ఎస్ ఎఈ రమణ, గృహ నిర్మాణ, వెలుగు, వ్యవసాయ, మండల ఇంజనీరింగ్, డిప్యూటీ ఎంపీడీఓ, విద్యాశాఖ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా గ్రామ సభలు



**రౌతులపూడి,నవంబర్ 22 (ప్రభాతవార్త)**
మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో శనివారం ఉపాధి హామీపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈకేవై సర్వేలో భాగంగా మండల వ్యాప్తంగా రద్దు చేయబడిన జాబ్ కార్డులు పునరుద్ధరణ, కొత్త కార్డులకు దరఖాస్తు స్వీకరణ, పనులు గుర్తింపుకుఈ సభ నిర్వహించారు. మండల అధికారులు పర్యవేక్షణ చేశారు. ములగపూడిలో జరిగిన గ్రామ సభకు డ్వామా పిడి ఏ వెంకటలక్ష్మి హాజరయ్యారు. ఉపాధి పనులపై శ్రామికులను అడిగితెలుసు కున్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ టెస్ట్ బుక్కులు పంపిణీ

**పిఠాపురం , నవంబర్ 22 ( ప్రభాతవార్త ) :**
పిఠాపురం పట్టణం నందు గల బాదం మాధవరావు బాలికల పాఠశాలలో తదేకం ఫౌండేషన్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ టెస్టుక్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. యువత అభివృద్ధి కోసం నిరంతరము పాటుపడే వ్యక్తి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ళఉదయ శ్రీనివాస్ మరియు డిసిసిబి చైర్మన్ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. జగ్గయ్య చెరువులో ఉన్న బాదం మాధవరావు బాలికల పాఠశాలలో తదేకం ఫౌండేషన్ సహకారంతో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్ల లక్ష్మి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ టెస్ట్ బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి యువత ఉన్నత చదువు చదువుకుని తమ తల్లిదండ్రులకు చదివిన స్కూలుకి పేరు వచ్చే విధంగా నడుచుకోవాలని తద్వారా మీకు మీరు పుట్టిన ఊరికి మంచి పేరు



ప్రఖ్యాతలు లభిస్తాయని తెలియజేశారు. యువత ఉత్సాహంగా ఉంటూ విద్యారంగంలో క్రీడారంగంలో రాణించే విధంగా ప్రయత్నించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఓదూరి కిషోర్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్కోడ్ అమలును వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా



**రౌతులపూడి , నవంబర్ 22 ( ప్రభాతవార్త ) :**
రౌతులపూడి మండలంలో లేబర్ కోడ్ లు అమలుని నిరసిస్తూ ప్రతులు దగ్దం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు డి. శేషబాబ్జీ మాట్లాడారు. కార్మికులకు నష్టంచేసే లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కార్మికులు కి కనీసవేతనంరూ 26వేలు చెల్లించాలని, మహిళ లు రాత్రివేళ పనిచేయడం అలాగే పని గంటలు తగ్గించాలని లేని పక్షంలో పోరాటంలు మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంగన్వాడి ప్రధాన కార్యదర్శి ఈ చంద్రావతి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు. బి.రత్న కుమారి,కే.రాజేశ్వరి, సత్యవాణి,అప్పలరాజు,పార్వతి తదితరులు ఉన్నారు.

# సీఆర్పీ ల బదలీలపై ఎమ్మెల్సీ హామీ



**మామిడికుదురు, నవంబర్ 22 ( ప్రభాతవార్త ) :**
సీఆర్పీ ల బదిలీలపై ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ హామీ ఇచ్చారు. శనివారం ఆయన మామిడికుదురులో పి.ఏ.సీ.ఎస్ చైర్మన్ ఈలి శ్రీనివాస్ స్వగృహం వద్ద మండల విద్యాశాఖలో పనిచేస్తున్న సీఆర్పీల బదిలీల విషయమై వారి నుండి విజ్ఞాపన పత్రం స్వీకరించి సదరు బదిలీల సమస్యపై వారితో చర్చించారు. పి ఆర్పీ ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సానుకూలమైన నిర్ణయం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఆర్పి లు ,వర్థినేనీ బాబ్జీ, అప్పారి వేంకటేశ్వర రావు,సాపే ఏకాదశి, నామన వేంకటేశ్వర రావు, కాట్రేనీ పాడు నాగేంద్ర,కంచి రమణ,కంచి రాఘవేంద్ర,రుద్రా ప్రసాద్, నయినాల బాబులు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడు చెట్టు కొమ్మలు తొలగించారు



**రౌతులపూడి,నవంబర్ 22 ( ప్రభాతవార్త )**
మండలంలోని గుమ్మరేగుల గ్రామ సచివాలయం సన్ సైడ్ పై వాలిన నేరేడు చెట్టు కొమ్మలను తొలగించారు. ఈనెల 21న సచివాలయంపై వాలిన నేరేడుచెట్టు కొమ్మ కనిపించని గ్రామ సచివాలయం వాల్ బోర్డ్ శీర్షిక న వార్త దినపత్రికలో కథనం వెలు వడింది. దీనిపై పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ స్పందించి చెట్టు కొమ్మలను తొలగింపు చేయించి, ప్రజలకు కనపడేలా గ్రామ సచివాలయ వాల్ బోర్డు ను ఉంచారు.

# ఘనంగా శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవ వేడుకలు



**అంబాజీపేట,, నవంబర్ 22 ( ప్రభాతవార్త ) :**
భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతోత్సవ వేడుకలను అంబాజీపేట జోన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమల్లిచెట్టు, నాగాబత్తుల వారిపాలెం, పండువారిపేట ప్రాథమిక పాఠశాలల్లోని 160 మంది విద్యార్థులకు, 20 మంది ఉపాద్యాయులకు,అంగన్వాడీ చిన్నారులకు, సిబ్బందికి స్వీట్లు, బిస్కెట్ ప్యాకెట్లు,పెన్, పెన్సిల్, స్కేల్, రబ్బర్ కిట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థల సభ్యులు నిట్టాల విజయసాయి,బోనం పాండురంగారావు, జక్కంశెట్టి జగన్నాథం, పెచ్చెట్టి గిరి,ఎన్. పబ్రాతి, ఎన్. హర్షిత్, హెచ్ఎం విఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి
(జూనియర్ డివిజన్) వారి కోర్టులో, కొవ్వూరు
IA NO 703/2025
O.S.No:212/2025
Between:
టంగుటూరి కేశవరావు ...పిటిషనుదారు/వాది
VS
1. పోతుల జ్యోతి, W/o (Late) పోతుల రామచంద్రారెడ్డి, వయస్సు 49 సం., R/o. D.No.6-65, రెడ్ల వీధి, త్యాజంపూడి గ్రామం, దేవరపల్లి మండలం, తూ.గో.జిల్లా.
2. బొమ్మారెడ్డి దివ్య వందన, W/o. జగదీష్ రెడ్డి, వయస్సు 35 సం., R/o.D.No.6-65, రెడ్ల వీధి, త్యాజంపూడి గ్రామం, దేవరపల్లి మండలం, తూ.గో జిల్లా.
3. పోతుల ప్రవీణ్ కుమార్ రెడ్డి, S/o (Late) పోతుల రామచంద్రారెడ్డి, వయస్సు 28 సం., R/o.D.No.6-65, రెడ్ల వీధి, త్యాజంపూడి గ్రామం, దేవరపల్లి మండలం, తూ.గో జిల్లా.
...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
పై నెంబరు పిటిషన్ లో 1 టూ 3 రెస్పాండెంట్లు / ప్రతివాదులు కి రిజిస్టర్ పోస్ట్ మరియు కోర్టు వారి ద్వారా నోటీసులు అమలు కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు సబ్స్టిట్యూట్ సర్వీస్ ద్వారా ది.02 -12-2025వ తేదీన వాయిదా అయి వున్నదని ఆరోజు ఉదయం 10:30 గంటలకు, పై తెలిపిన 1 టూ 3 రెస్పాండెంట్లు/ప్రతివాదులు స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని శ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) కొవ్వూరు వారి కోర్టు నందు హాజరు కావలసి ఉన్నదని, అలా కాని పక్షమున మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఎస్. కాశీ విశ్వేశ్వరరావు
ఎస్. భార్గవ్, అడ్వకేట్స్,
నిడదవోలు, సెల్ : 9581664049

# నిడదవోలు మండలం వ్యాప్తంగా ఉపాధి హామీ పై గ్రామ సభలు

**నిడదవోలు , నవంబర్ 22 ( ప్రభాతవార్త ) :**
మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పై శనివారం గ్రామ సభలు నిర్వహించారు. ప్రజలకు పారదర్శకతను చేరువ చేయడం, సేవలను గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి తేవడం ఈ గ్రామ సభల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పంచాయతీరాజ్ & గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సేవలను ప్రజల ముందుకు తీసుకువచ్చేందుకు ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామ సభల్లో కొత్త జాబ్ కార్డు దరఖాస్తులను స్వీకరించి మంజూరు చేయాలని, ఇటీవల ఈ - కెవైసీ సమస్యల కారణంగా రద్దైన లేదా తొలగించిన జాబ్ కార్డులను మళ్లీ పరిశీలించి అర్హులైన వారికి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. నిడదవోలు మండలం వ్యాప్తంగా ఉన్న ఉపాధిశ్రామికులు మరియు గ్రామ ప్రజలు ఈ గ్రామ సభల్లో పాల్గొని, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. నిడదవోలు మండలంలో అన్ని గ్రామ పంచాయతీ లలో గ్రామసభలు నిర్వహించటం జరిగింది. అదేవిధంగా శ్రామికుల నుండి అభ్యర్ధనలు స్వీకరించటం జరిగింది. అదేవిధంగా హౌసింగ్ డిపార్ట్మెంట్లో సెలెక్షన్ అయిన వారికి ఉపాధిహామీ పథకంలో ద్వారా సుమారు 28000 వరకు ఇచ్చుటకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి
(జూనియర్ డివిజన్) వారి కోర్టులో, కొవ్వూరు
O.S. No: 268/2025
Between:
1. టంగుటూరి కేశవరావు మరియు ఒకరు ...వాదులు
VS
1. శ్రీమతి పోతుల జ్యోతి వగైరాలు ... ప్రతివాదులు
యిందుమూలముగా శ్రీ.శే శ్రీ పోతుల రామచెంద్రారెడ్డి గారి యావన్మంది ఋణ దాతలకు తెలియజేయునది ఏమనగా, త్యాజంపూడి వాస్తవ్యులు శ్రీ పోతుల రామచంద్రారెడ్డి ఈ దావాలోని 1వ వాది వద్ద నుండి మరియు అనేకమంది ఋణదాతల వద్ద నుండి బాకీలు చేసి, సదరు ఋణములు తీర్చకుండా ది.03-04-2025వ తేదీన మరణించినారు. ఆయనకు ఉన్న స్థిరాస్తులను, అతని వారసులు అయిన 1 నుండి 3 ప్రతివాదులు, 4 నుండి 8 ప్రతివాదులతో కుమ్మక్కు అయి, నామమాత్రపు అమ్మకపు దస్తావేజులు సృష్టించియున్నారు. సదరు అమ్మకపు లావాదేవీలు ఏమియూ చెల్లవని, సదరు పోతుల రామచంద్రారెడ్డి గారి ఋణదాతల (వాది తో సహా) బాకీల వసూలుపై ఎటువంటి ప్రభావమూ చూపవని డిక్లేర్ చేయవలసిందిగా వాది తరఫున మరియు పోతుల రామచెంద్రారెడ్డి గారి యావన్మంది ఋణ దాతల తరఫున పై దావా రిప్రజెంటేటివ్ కెపాసిటీతో చేసియున్నారు. కావున సదరు దావా సంగతులపై ఎవరికైనా ఏ విధమయిన ఆక్షేపణలు ఉన్నయెడల ది.05-12-2025 న ఉదయం 10.00 గం.లకు పై కోర్టుకు హాజరై మీ అభ్యంతరములు తెలుపవచ్చని కోర్టు వారి ఆదేశానుసారం తెలియజేయడమైనది.
ఎస్. కాశీ విశ్వేశ్వరరావు
ఎస్. భార్గవ్, అడ్వకేట్స్,
నిడదవోలు, సెల్ : 9581664049

# మాక్ అసెంబ్లీకి రఘుదేవపురం విద్యార్థి

**సీతానగరం,నవంబర్ 22 ( ప్రభాతవార్త )**
మండలంలోని రఘుదేవపురం పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి తోట సాయి సత్య గణేష్ అమరావతిలో జరిగే మాక్ అసెంబ్లీకి ఎంపికయ్యాడు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతిలో జరిగే మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో సాయి సత్య గణేష్ పాల్గొంటాడని హెచ్ఎం ఎం.శ్యామలదేవి



తెలిపారు. విద్యార్థికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు టి.అమ్మాజీ, బి.కామ రాజులను హెచ్ఎం అభినందించారు. సత్య గణేష్ ను మండల విద్యాశాఖ అధికారులు, ఎస్ఎంసి చైర్మన్ పిల్లి జ్యోతి, హెచ్ఎం శ్యామలాదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.


# పాతకోట గ్రామంలో అగ్ని ప్రమాదం



**కె గంగవరం,నవంబర్ 22 (ప్రభాతవార్త )**
మండలంలో పాతకోట గ్రామానికి చెందిన గంగుమళ్ల ధర్మయ్య పూరిగుడిసె ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని, స్థానికులు అప్రమత్తమై మంటలు అదుపు చేయడానికి ప్రయత్నిస్తూ, అగ్నిమాప సిబ్బందికి సమాచారం అందించగా హుటాహుటిన మంటలు చుట్టుపక్కలకు వ్యాపించకుండా అదుపు చేసినట్లు ఎస్సై జానీ బాషా తెలిపారు.

# జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తలాటం హరీష్ ఎంపిక

**కాకినాడ రూరల్, నవంబర్ 22 (ప్రభాతవార్త)**
తూర్పు గోదావరి జిల్లాక్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తలాటం హరీష్ అనూహ్యంగా ఎంపికయ్యారు. ఇప్పటివరకు అధ్యక్షుడిగా కొనసాగిన అధ్యక్షుడు ఉద్యోగరీత్యా హైదరాబాదులో ఉండటంవల్ల క్రికెట్ అసోసియేషన్ కు తగిన సేవలుఅందించలేక పోతున్నానని



రాజీనామా చేయడం వలన ఆయన స్థానంలో తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కు ఎన్నో సేవలందించిన తలాటం హరీష్ ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా అపెక్స్ బాడీ మీటింగ్ లో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా సెక్రటరీ నక్క వెంకటేష్ , వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సర్పరాజ్ నవాజ్ , కోశాధికారి జి. అప్పారావు (జిమ్మీ), ఎన్ సత్యానందం కౌన్సిలర్ ఎదుట అధ్యక్షుడు రాజీనామా చేయడం తో కమిటీ ఆమోదించడం జరిగిందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ నక్క వెంకటేష్ మీడియాకు తెలిపారు.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి
(జూనియర్ డివిజన్) వారి కోర్టులో, కొవ్వూరు
O.S.No:212/2025
Between:
టంగుటూరి కేశవరావు ... వాది
VS
1. పోతుల జ్యోతి, W/o (Late) పోతుల రామచంద్రారెడ్డి, వయస్సు 49 సం., R/o. D.No.6-65, రెడ్ల వీధి, త్యాజంపూడి గ్రామం, దేవరపల్లి మండలం, తూ.గో జిల్లా.
2. బొమ్మారెడ్డి దివ్య వందన, W/o.జగదీష్ రెడ్డి, వయస్సు 35 సం., R/o.D.No.6-65, రెడ్ల వీధి, త్యాజంపూడి గ్రామం, దేవరపల్లి మండలం, తూ.గో జిల్లా.
3. పోతుల ప్రవీణ్ కుమార్ రెడ్డి, S/o (Late) పోతుల రామచంద్రారెడ్డి, వయస్సు 28 సం R/o. D.No.6-65, రెడ్ల వీధి, త్యాజంపూడి గ్రామం, దేవరపల్లి మండలం, తూ.గో జిల్లా.
... ప్రతివాదులు
పై నెంబరు దావాలో 1 టూ 3 ప్రతివాదులు కి రిజిస్టర్ పోస్ట్ మరియు కోర్టు వారి ద్వారా సమన్లు అమలు కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు సబ్స్టిట్యూట్ సర్వీస్ ద్వారా ది.02-12-2025వ తేదీన వాయిదా అయి వున్నదని ఆరోజు ఉదయం 10:30 గంటలకు, పై తెలిపిన 1 టూ 3 ప్రతివాదులు స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని శ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కొవ్వూరు వారి కోర్టు నందు హాజరు కావలసి ఉన్నదని, అలా కాని పక్షమున మీ వరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఎస్. కాశీ విశ్వేశ్వరరావు
ఎస్. భార్గవ్, అడ్వకేట్స్,
నిడదవోలు, సెల్ : 9581664049

